# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
# NYAYAMITHRA NEWS

TGBIL/25/A0887

| హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 86 | మంగళవారం 16 - 6 - 2026 | ఎడిటర్ : కందాడి మహెందర్ రెడ్డి | పేజీలు : 8 | వెల : రూ. 5/- |
|---|---|---|---|---|---|---|
| HYDERABAD | Volume : 01 | Issue No : 86 | Tuesday, June, 16, 2026 | KANDADI MAHENDER REDDY | PAGES : 8 | RS : 5/- |



న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567


## యూఎస్-ఇరాన్ శాంతి ఒప్పందం..

### దూసుకుపోయిన సెన్సెక్స్

**న్యూఢిల్లీ,జూన్,15:** అమెరికా,ఇరాన్ దేశాలమధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో సోమవారం భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు వెలువడటంతో మదుపరులు కొనుగోళ్ల వైపు మొగ్గు చూపారు. ఫలితంగా బీఎస్ఈ సెన్సెక్స్ 736పాయింట్లు (0.97శాతం) మేరఎగబాకగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం గణనీయమైన లాభాలను నమోదు చేసింది. గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు సద్దుమణిగే సూచనలు కనిపిస్తుండటంతో అంతర్జాతీయమార్కెట్లో ముడిచమురు ధరలుఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. చమురు ర వాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి ప్రారంభించేందుకు, ఇరాన్ నౌకాశ్రయాలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసేందుకు ఇరు దేశాల మధ్య ప్రాథమిక అవగాహన కుదిరినట్లు వార్తలు వచ్చాయి.

### నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో

## క్రిమినల్ ఫిర్యాదు..



### - రామాయణం, శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ..!

**తిరుపతి,జూన్,15:** ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో సోమవారం క్రిమినల్ ఫిర్యాదు దాఖలైంది. రామాయణం, హిందూ దేవతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ బీజేపీ నేత, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు జి. భానుప్రకాశ్ రెడ్డి ఈ ఫిర్యాదు చేశారు. తిరుపతిలోని నాలుగో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

### చిన్నారిపై కోతుల మంద దాడి
### గాయపడ్డ చిన్నారి ఆస్పత్రికి తరలింపు



**రాజన్న సిరిసిల్ల,జూన్15:** జిల్లాలో కోతులు బీభత్సం సృష్టించాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ళ చిన్నారిపై కోతులు దాడి చేయడంతో తీవ్ర గాయాల య్యాయి. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో కోతులు బీభత్సం సృష్టించాయి. మండలంలోని బొప్పాపూర్ లో ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ళ చిన్నారి అన్వికపై దాడికి చేశాయి. కోతులు దాడి చేసే సమయంలో చిన్నారి అన్విక కేకలు విని వెంటనే తల్లి కోతులను తరిమికొట్టింది . కోతుల దాడిలో అంవికకు తీవ్ర గాయాల య్యాయి. చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో కోతులు, కుక్కల బెడదతో భయాందోళనకు గురవుతున్నామని అంటున్నారు గ్రామస్తులు.

### టీఎంసీ రెబల్స్‌కు మొదట

## 'నో' చెప్పి..

### మాటమార్చిన ఎన్‌సీపీఐ నేత

**టీఎంసీ తిరుగుబాటు ఎంపీల విలీనానికి ఎన్‌సీపీఐ నేత శంతను డే అంగీకారం**



**చెన్నై,జూన్,15:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీల విలీనం విషయంలో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) నేత శంతను డే తన ని ర్ణయాన్ని మార్చుకున్నారు. తొలుత ఈ విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, తాజాగా 20 మంది టీఎంసీ రెబెల్ ఎంపీలనుతమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో టీఎం సీలో నెలకొన్న అంతర్గత సంక్షోభం మరో మలుపు తిరిగింది. కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని 20 మంది ఎంపీలు, తమను ఎన్సీపీఐలో విలీనంచేయాలని కోరుతూలోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఇప్పటికే నోటీసు అందజేశారు. చట్టసభల్లో తమకు ప్రత్యేకంగా సీట్లు కేటాయిం చాలని, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుంచి మినహాయింపు పొందేందుకు, పార్టీలోని మూడింట రెండొ ంతుల మంది సభ్యులు వేరే పార్టీలో విలీనం కావొచ్చన్న నిబంధనను వారుఈ సందర్భంగా వినియోగించుకోవాలని భావిస్తున్నారు. ఈ పరిణామాలపై తొలుతశంతనుడే తీవ్రంగా స్పందించారు.

### కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు

## అభిజీత్ దీప్కేపై దాడి...



- నీట్ లీక్, నిరుద్యోగంపై నిరసన తెలుపుతుండగా ఘటన
- కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో ఆందోళన
- అభిజీత్‌పై మూకదాడికి సంబంధించిన వీడియోలు వైరల్
- యువతలో ఈ పార్టీకి ఆన్‌లైన్‌లో భారీ మద్దతు

### 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై జైపూర్‌లో దాడి

**జైపూర్,జూన్,15:** యువతలో ఆన్‌లైన్‌లో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి జరిగింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒక్కసారిగా చెంపపై కొట్టడంతో దీప్కే ఆత్మరక్షణ కోసం ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. నీట్ పేపర్ లీక్, దేశంలో నిరుద్యోగం,విద్యా వ్యవస్థలోని లోపాలపై సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి.

ఇందులోభాగంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈనిరసన కార్యక్రమం జరుగుతుండగానే అభిజీత్ దీప్కేపై ఈదాడి జరిగింది. ఆందోళన చేస్తున్న అభిజీత్‌ను ఓ గుంపు అడ్డుకుని దాడికి పాల్పడింది. దాంతో,అభిజీత్ పై దాడికి పాల్పడిన వారినిపట్టుకుని కాక్రోచ్ జనతాపార్టీ కార్యకర్తలు చితకబాదారు. కొందరుయువతను 'బొద్దింకలు' అంటూ సీజేఐ చేసిన ఓవివాదాస్పద వ్యాఖ్యకు వ్యంగ్యాస్త్రంగా, అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న 30ఏళ్ల అభిజీత్ దీప్కే మే నెలలో 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించారు. అనతికాలంలోనే ఈ ఉద్యమం యువతను ఆకట్టు కునిఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. గతంలో ఢిల్లీ,పుణె నగరాల్లో నిరస నలు చేపట్టిన ఈబృందం, జైపూర్‌లోనూ ఆందోళనకు పిలుపునిచ్చింది. అయితే,క్షేత్రస్థాయిలో నిరసన తెలుపుతుండగా ఆయనపై దాడి జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



### దేశ ప్రగతికి అంకితభావంతో

## పనిచేస్తున్నారు..

### కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

### - కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు..

**హైదరాబాద్,జూన్, 15:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలుతెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.



### హరీశ్‌రావు మాయలో..

## కిషన్ రెడ్డి

### తెలంగాణ వచ్చినా సింగరేణిలో పరిస్థితి మారలేదు

### - టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత

**మంచిర్యాల, జూన్ 15:** మాజీ మంత్రి హరీశ్ రావుపై తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రూ. 40లక్షల టన్నుల బొగ్గు స్కామ్ జరిగిందని అంటున్నారని, సరైన సమాచారం లేకుండానే కోల్ బెల్ట్‌లో తిరుగుతున్నారంటూ వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా హరీశ్ రావు మాయలో పడ్డారన్నారు. హరీశ్‌రావు లేఖ రాయగానే.. కిషన్‌రెడ్డి వెంటనే మరో లేఖ రాశారని తెలిపారు. తెలంగాణలో ఓపెన్ కాస్ట్‌లతో సమానంగా అండర్ గ్రౌండ్స్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా సింగరేణిలో పరిస్థితి మారలేదని కవిత వ్యాఖ్యానించారు. కార్మికులపై అత్యంత కర్కశంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని.. ప్రశ్నించే కార్మికులను అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు. దీనంతటికీ కారణం ప్రభుత్వ అలసత్వమే అని మండిపడ్డారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణిలో పర్యటించారని.. కానీ కార్మికుల సమస్యలను తెలుసుకోలేదన్నారు.

## మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నది వారే...

### కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు

### - ఐఆర్ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన - ఎన్ఓసీ ఇస్తే చాలన్న సీఎం



**హైదరాబాద్,జూన్, 15:** హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి. కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు.

ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్రో విస్తరణకు రూ. 40 వేల కోట్లు కావాలని, అంతా మేమే భరిస్తాం, కేవలం ఎన్ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తా మన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు.



### ఏపీ అభివృద్ధిలో సింగపూర్

## భాగస్వామ్యం..

### ప్రధాని వాంగ్‌తో సీఎం చంద్రబాబు కీలక చర్చలు

**- ఏపీ, సింగపూర్ మధ్య కొత్త భాగస్వామ్య అవకాశాలపై కీలక చర్చలు..**

**న్యూఢిల్లీ,జూన్,15:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సోమవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్,సింగపూర్ మధ్య కొత్త భాగస్వామ్య అవకాశాలపై ఫలవంతమైన చర్చలు జరిపినట్లు సీఎం చంద్రబాబు స్వయంగాసోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీస్, పరిశోధన-అభివృద్ధి వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. వీటితో పాటు విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యాలు, పట్టణ పాలన,నాయకత్వ అభివృద్ధి, అధునాతన తయారీ వంటి అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా, ప్రపం చస్థాయి మౌలిక వసతులు, సంస్థలతో అమరావతిని ఒక గ్లోబల్ బెంచ్‌మార్క్ రాజధాని నగరంగా తీర్చిదిద్దడంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతిని ప్రధాని వాంగ్‌కు చంద్రబాబు వివరించారు

## పంటకొనుగోళ్లపై కేంద్రం ద్వంద్వ వైఖరి

### - మంత్రి తుమ్మల ఆగ్రహం



**హైదరాబాద్, జూన్ 15:** పంట కొనుగోలు చేసే విషయంలో కేంద్రం అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని పంటలు కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, రాష్ట్ర రైతాంగం పట్ల కేంద్రం వివక్ష చూపడం సమంజసం కాదన్నారు. మోదీ ప్రభుత్వం తనబాధ్యత వదిలివేసి రాష్ట్రాలపై భారం మోపడం సరికాదని, మక్కలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు మద్దతు ధరలు ఎందుకు ప్రకటించాలని నిలదీశారు. హైదరాబాద్‌లోని మార్క్‌ఫెడ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంటల కొనుగోలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంఏర్పడిన నాటినుండిమార్క్‌ఫెడ్‌కు రూ. 4,800 కోట్ల అప్పులు ఉంటే,ఈ రెండు సంవత్సరా ల్లో మరో రూ. 1,800 కోట్లు అప్పై.. ప్రస్తుతం రూ. 6వేల కోట్ల అప్పులతో ఇబ్బందులు పడుతుందన్నారు. పంటలను దేశంలోని వివిధ రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేసేవ్యవస్థ కేంద్రం చేతిలో ఉంటుందని, ఎంఎస్‌పీకి పంటలు కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలఅవసరాలకు అనుగుణంగా తరలించు కోవచ్చని, ఈ క్రమంలో రాష్ట్రంపై వివక్షను పక్కన పెట్టి అన్ని పంటలుఎంఎస్‌పీకి పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన గిడ్డంగులు కూడా కేంద్రం ఆధీనంలో ఉన్నాయని, రాష్ట్రంలో అత్య ధికంగా పంటల దిగుబడి జరుగుతుండటంతో అందుకు అనుగుణంగా గోదాముల నిర్మాణాలు చేపట్టాలని కోరినా కేంద్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# Israeli PM Benjamin Netanyahu Says Israel Carried Out 'Historic Strikes' To Thwart Nuclear Threat



**Israel :** Israel PM Benjamin Netanyahu said Israel carried out "historic strikes" overnight to prevent a potential Iranian nuclear threat. He reiterated Iran will not be allowed nuclear weapons and claimed Israel's capabilities have strengthened. He alleged Iran and Hezbollah planned coordinated attacks, including a Galilee invasion and mass rocket fire. He warned of strong response if Iran strikes again. Israeli Prim Minister Benjamin Netanyahu said on June 8 (IST) that Israel conducted what he described as "historic strikes" overnight aimed at preventing a potential nuclear attack against Israel.

Reiterating his long-standing position, Netanyahu declared that Iran would not be allowed to obtain nuclear weapons, framing the military action as part of Israel's broader security doctrine. He also claimed that Iran had been weakened and that Israel's operational capabilities had strengthened significantly.

He further alleged that Iran and the Lebanese armed group Hezbollah had coordinated hostile plans against Israel, including an attempted large-scale incursion into northern Israel and a missile offensive involving tens of thousands of rockets. According to Netanyahu, Hezbollah had planned to "invade the Galilee" using thousands of fighters while simultaneously launching extensive rocket attacks targeting Israeli cities. He said Israel was continuing operations to dismantle militant infrastructure along its security zones. "Our campaign against them is not yet over," Netanyahu stated, adding that Israel would persist in its efforts to counter perceived threats from both Iran and Hezbollah.

Netanyahu further warned that if Iran resumes attacks, Israel would respond "forcefully," asserting Israel's right to self-defence. He also said that Israel would continue working to restore security in northern Israel. Prime Minister Netanyahu's message comes after Israel said on Monday it carried out strikes on a petrochemical plant in southwest Iran along with other military targets, following US President Donald Trump's advice to Prime Minister Benjamin Netanyahu to avoid further escalation. The strikes hit the Mahshahr petrochemical complex, marking the first attack on an Iranian energy facility since the April 8 ceasefire. A provincial official told Iran's semi-official Fars news agency that parts of the plant sustained damage.

# Dubai Road Accident: Several Indian Workers Killed After Minibus Collides With Truck On Emirates Road



**Dubai:** Several Indian workers were killed when a minibus collided with a truck that had stopped in the middle of a road in Dubai, the authorities said. "Deeply saddened by the tragic road accident in Dubai that claimed the lives of several Indian workers," the Indian Consulate in Dubai said in a post on X.

The mission said that it is working closely with local authorities to provide all possible assistance and support. Brigadier Juma Salem bin Suwaidan, Director of the General Department of Traffic at Dubai Police, said that preliminary investigations showed the truck had stopped suddenly in the middle of the Emirates Road due to a technical fault. "The bus driver, who allegedly failed to pay attention and keep a safe distance, then rammed into the truck from behind," he said in a statement. "The accident resulted in seven fatalities and nine injuries, including five serious and four moderate injuries. All injured were transported to the hospital for treatment," he added. The officials from the Indian mission visited the hospital and met the injured Indians. "Our heartfelt condolences and prayers are with the grieving families during this difficult time," the mission said. Brigadier Juma Salem said that experts from the Traffic Accident Investigation Section were dispatched to the scene to inspect and gather precise evidence to determine the exact causes of the crash. "Traffic patrols regulated traffic flow, secured the site, and facilitated the access of rescue vehicles. Work teams also removed the damaged truck and bus to restore normal traffic flow," he said.

# Kaja Kallas Emphasises National Control Over Defence, Warns Against Parallel EU Army Structures



**Europe:** European Commission Vice-President Kaja Kallas has reiterated that defence remains primarily a national responsibility, while urging greater coordination among EU member states to strengthen Europe's overall security role within NATO. Speaking on Europe's evolving defence posture, Kallas stressed that while individual member states maintain sovereignty over their armed forces, stronger cooperation between them is essential. She noted that a more coordinated approach would also reinforce the European pillar within NATO. "Defence is a national competence, and we are trying to push member states to work more jointly together, because if the member states are strong, the European pillar in NATO is strong," she said. Kallas also pushed back against proposals for an additional or centralized European army, arguing that such a move could create operational and structural confusion. She pointed out that EU member states already maintain their own national armies, many of which are simultaneously part of NATO. "If you allocate this army to NATO, then you can't use it elsewhere. You can't also create another army, a parallel one," she explained, warning that duplicating military structures could reduce flexibility and efficiency.

# 'Unlawful': US Court Blocks President Donald Trump's $100,000 H-1B Visa Fee Plan




***A US federal court has blocked the Trump administration's plan to impose a $100,000 fee on new H-1B visa applications, ruling it unlawful and beyond executive authority. Judge Leo Sorokin said the fee required congressional approval. The policy, meant to discourage foreign hiring, was challenged by 20 state attorneys general and brings relief for Indian professionals.***

A US federal court has blocked President Donald Trump's controversial plan to impose a $100,000 fee on new H-1B visa applications, marking a significant win for businesses, universities, and skilled foreign professionals, particularly Indian workers who form the largest group of H-1B holders. US District Judge Leo Sorokin ruled that the administration exceeded its authority, stating that such a steep fee could not be introduced without congressional approval. The court declared the measure unlawful and ordered it to be struck down.The fee, announced in September as part of a broader immigration crackdown, was intended to discourage companies from hiring foreign workers and push employers toward recruiting American talent instead. The policy had sparked widespread concern among industries that depend heavily on global skilled labor. The legal challenge was led by a coalition of 20 Democratic state attorneys general, who argued that the president lacked the power to unilaterally impose such a financial burden on visa applicants and employers. The court agreed with this position, siding with the states and invalidating the rule. Before the proposed change, employers typically paid between $2,000 and $5,000 in H-1B-related processing fees, making the proposed hike a dramatic escalation. The Trump administration defended the move as part of efforts to address alleged misuse of the visa system. Several Republican leaders, including Vice President JD Vance, have also claimed there is widespread fraud and abuse in the program. The ruling represents one of the most notable legal setbacks for the proposed immigration policy, reinforcing limits on executive authority in reshaping visa fee structures without legislative backing.

# Trump's $100,000 H-1B Visa Fee Law Struck Down, Judge Says It's "Unlawful"






**Washington:** US President Donald Trump's move to impose an $100,000 fee on new H-1B visas for highly skilled foreign workers was struck down by a federal court today. US District Judge Leo Sorokin in Boston said the fee was an unlawful tax that the Congress had never authorised, reported news agency Reuters.

The ruling came on a lawsuit filed by 20 Democratic state attorneys general challenging the fee Trump announced in September.

The H-1B programme offers 65,000 visas annually, with another 20,000 visas for workers with advanced degrees, approved for three to six years. Employers seeking a visa for a foreign worker used to pay a fee of around $2,000 to $5,000.

The increase in fees has discouraged H-1B visa requests, court filings by the administration indicated. As of February 15, US Citizenship and Immigration Services had received just 85 payments of the increased fee of $100,000, the administration said in March. Last month, data released by the US Citizenship and Immigration Services (USCIS) showed that properly submitted H-1B registrations fell by 38.5 per cent compared to last year, from 343,981 in fiscal year 2026 to 211,600 for fiscal year 2027. The administration had argued that the fee constituted a monetary penalty the US President had lawful authority to impose under federal immigration law to restrict the entry of foreign nationals. The proclamation to impose the higher visa fee noted that the H-1B program "has been deliberately exploited to replace, rather than supplement, American workers with lower-paid, lower-skilled labor," which has subsequently "undermined both our economic and national security". "Some employers, using practices now widely adopted by entire sectors, have abused the H-1B statute and its regulations to artificially suppress wages, resulting in a disadvantageous labor market for American citizens, while at the same time making it more difficult to attract and retain the highest skilled subset of temporary workers, with the largest impact seen in critical science, technology, engineering, and math (STEM) fields," it added. The visa fee hike and changes in immigration rules imposed by the Donald Trump administration had raised concern in India, as it impacted a large number of Indians. In May, foreign minister S Jaishankar had flagged the matter to US Secretary of State Marco Rubio.

Rubio had acknowledged that there could be "some bumps" and "friction points" in the period of transition as the US was trying to improve the immigration system. But ultimately an "efficient" framework will be helpful to every stakeholder, he had said.

Underscoring that the system is not targeted at India, Rubio had said the US has been facing a "migration crisis".

"This is not because of India, but broadly, we have had over 20 million people illegally enter the United States over the last few years, and we have had to address that challenge," he had said.

# 11 Killed In PoK Kashmir As Police Clash With Outlawed Group Ahead Of Protest



**PoK Kashmir :** At least 11 people were killed and dozens injured after violent clashes erupted between police and supporters of an outlawed group in Pakistan-occupied Kashmir on Sunday, officials confirmed. The violence broke out a day before a major rally planned by the Joint Awami Action Committee (JAAC), which was recently designated a proscribed organisation under anti-terror laws. The group has long demanded greater political rights for residents of the region. Tensions escalated following a Supreme Court ruling that upheld 12 legislative seats reserved for Kashmiri refugees living in Pakistan, directly contradicting the JAAC's core demand for their abolition. Among the dead were four police officers and a bystander, killed when armed activists opened fire on security forces in Rawalakot. Six protesters also died in retaliatory action by law enforcement. Over 70 others were wounded, and 30 people were arrested. Authorities accused protesters of damaging public and private property and surrounding a military hospital, disrupting medical services. JAAC leaders, however, alleged a state-sponsored massacre, a charge officials firmly denied.

# సంపాదకీయం

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే..!

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచు తుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండా కాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలోఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధంగా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులోసగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి.

# కబ్జా కోరల్లో చెరువులు..?

వరంగల్, : చినుకు పోనుకోకపోతే గత ఏడాది వర్షాకా లంలో పడ్డ తిప్పలు మళ్ళీ పడాల్సిన పరిస్థితి ఎదురవక తప్పదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వందలాది చెరువులు, కుంటలు, నాళాలు కబ్జా కోరల్లో చిక్కిపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా చెరువులు, కుంటలు ఉండగా అందు లో వెయ్యికి పైగా చెరువులు, కుంటలు అధిక విస్తీర్ణంలో కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణాల్లో ఉన్న చెరువులను ఆక్రమించిన కొందరు అం దులో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, గ్రామస్థాయిలో ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమించిన వారు అందులో వ్యవసాయం చేయడం వల్ల చెరువులు, కుంటలు నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయి రోజు రోజుకు కుంచించుచకు పోతున్నానే విమర్శలు వస్తున్నాయి. అలాగే వరద (నాళాలు) కాలువలను ఆక్రమించడం వల్ల వర్షం నీరు కుంటలు, చెరువుల్లోకి చేరే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన చెరువులుగా గుర్తించిన వాటిని సైతం ఆక్రమిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. చెరువులు, కుంటల బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టి ఎల్) పరిధిలను దాటేసి కూడా కొందరు చెరువుల్లోకి చొరబడి చెరువులను చెరబడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు నిర్ణీత దూరంలో బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ఉండాల్సి ఉండగా, ఎక్కడ కూడా అటువంటి పరిస్థితి లేదనే విమర్శలు వస్తున్నాయి. కుంటలు, చెరువుల ఆక్రమణ రోజురోజుకు పెరిగిపోయి పట్టణాలు, పల్లెలో వర్షాకాలం వరదల ముంపు తీవ్రత పెరగడానికి కారణంగా మారిందని ఆరోపిస్తున్నారు. గత ఏడాది అక్టోబర్‌లో కురిసిన భారీవర్షాలకు త్రీ నగరిగా పేరుగాంచిన వరంగ ల్ రోడ్లన్నీ నదులుగా మారడం, ఎక్కడి నీరు అక్కడే తిష్ట వేసి అనేక కాలనీలు రోజుల తరబడి జలదిగ్బంధంలో చిక్కుకొని భారీగా ఆస్తులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైళ్ల రాకపోకల తో పాటు, రోడ్డు రవాణా కూడా పూర్తిగా స్తంభించిపోయింది. అయినప్పటికీ ఇప్పటి వరకు అధికార వర్గాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం, దీనికి తోడు ఆక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం, ఆక్రమించిన చెరువులు, కుంటలు, నాళాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడం విమర్శలకు తావిస్తోంది.

దీనివల్ల చెరు వులు, కుంటలు, నాళాల విస్తీర్ణం రోజు రోజుకు కూచించుకు పోయి, భవిష్యత్తులో చెరువులు, కుంటలు, నాళాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడనుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించడం వల్ల వర్షాకాలంలో వరద నీరు చెరువుల్లోకి వెళ్లకుండా, దిగువకు వెళ్ళిపోయి భూగర్భ నీటిమట్టం స్థాయి తగ్గుతుందనే విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణలను తొలగించడానికి 'హైడ్రా' ఏర్పాటుచేసిన విధంగా ప్రతి జిల్లాలో కూడా చెరువులు, కుంటలు, నాళా లు, ఇతర అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలనిప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించిన వారిని తొలగించాలని, భవిష్యత్తు లో మళ్లీ ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టి చెరువులు, కుంటలు,నాళాల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి. చెరువులు, కుంటలు,నాళాల ఆక్రమణ వల్ల రైల్వేశాఖకు కూడా భారీగా నష్టాన్ని తెచ్చిపెడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే ట్రాక్ వెంట ఉన్న చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించడం వల్ల భారీ వర్షాలకు ఒక్కసారిగా వరద ఉప్పొంగి ప్రవహించడం వల్ఎక్కడైనా చెరువు తెగితే రైల్వే ట్రాక్ పూ ర్తిగా నీట మునిగి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అక్టోబర్ 2025లో కురిసిన భారీ వర్షాలకు కాజీపేట నుండి డోర్నకల్ సెక్షన్లో కొన్ని కుంటలు తెగిపోవడంతో భారీ వరద రైల్వే ట్రాక్ ను ముం చెత్తింది.

# నష్టాల ఊబిలోకి.. సింగరేణి"..!?




కొత్తగూడెం సింగరేణి : రాజకీయ పార్టీల జోక్యం కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి నానాటికి తీసి కట్టు నాగంబుట్లన్న చందంగా తయారయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో చతికిలా పడింది. అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఆర్థిక సంవత్సరం కూడ బొగ్గు సాధనలో సింగరేణి వెనుకంజ వేయడం తథ్యమని పలువురు అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాజకీయ పార్టీలకు అక్షయ పాత్రగా మారిన సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వాల ధన దాహానికి రోజు రోజుకు నష్టాలు ఊబిలో కూడుకుపో వటమే కాక రాబోయే కొన్నేళ్లలో దివాళా తీయడం ఖాయమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోయిన సింగరేణి తన ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడింద న్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా మారిన వైనం ..!**
**నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించలేక చతికల పడ్డ తీరు..!**



తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఎవరికి వారు సంస్థను అందినకాడికి దోచుకోవడం వల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందని కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సింగరేణిభారీ అవినీతితో నష్టాల అంచుల్లో సింగరేణి సంస్థ కొట్టుమిట్టాడుతోందన్న వ్యాఖ్యలు ఉన్నాయి. తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయంలో సీఎం పనిచేసిన కేసీఆర్ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 70 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీసిన సింగరేణి, ఈ ఏడాది 58 మిలియన్ టన్నులకే పరిమితమయ్యిందని సంస్థ అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని కూడ తగ్గించుకోవడం సంస్థ అధికారుల వైఫల్యంగా చూడొచ్చు... అయితే నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల లక్ష్యం కంటే తక్కువగా కేవలం 58 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే వెలికితీయ డంతో ఈ ఏడాది అసలు లాభాలు వస్తాయా రావా అనే సందిగ్ధంలో సింగరేణి యాజమాన్యం పడింది. దీంతో ఎం చేయాలో అర్థం కాక సంస్థ యాజమాన్యం దిక్కులు చూస్తుం దని విమర్శలు వినిపిస్తున్నాయి.

కేసీఆర్ హయాంలో వెలుగులు విరజిమ్మిన సింగరేణి ఇప్పుడు పరిపాలన అస్తవ్యస్తం కావడం వల్లనే ఇలాఏర్పడిందని కార్మిక వర్గం, కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉండే కార్మిక సంఘాలు సంస్థ నష్టాలపై సరైన రీతిలో స్పందించక పోతే సింగరేణి సంస్థ గేట్లు శాశ్వతంగా మూసివేయడం ఖాయమని సింగరేణి ఉద్యోగులు అంటున్నారు.



## చంద్రబాబు చేతిలో..

# ఐదూళ్ల భవిష్యత్



- భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం
- మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు
- మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య

భద్రాచలం: భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి.

ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలప టం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెల ంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతు న్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యం లో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యనుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుం ది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.

# సేంద్రీయ వ్యవసాయం చేస్తే మరో 4 వేలు అదనం



అదిలాబాద్, : రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెట్టబడి సాయంగా వివిధరకాల పథకాల ద్వారా డబ్బులను అందిస్తున్నాయి. అంతే కాకుండా.. పంట నష్టం జరిగితే పరిహారం.. ప్రకృతి వైపరీత్యా ల కారణంగా పంట నష్టపోతే.. బీమాను కల్పిస్తున్నారు. అయితే వ్యవసాయం పంటలకు చీడ పీడల నుంచి రక్షణకు ఎక్కువగా కెమిక ల్స్ ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా కాకుండా.. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టానికి పరిహారం, బీమా వంటి పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ.. రైతులు పంటలను తెగుళ్లు, చీడపీడల నుంచి రక్షించుకోవడానికి ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ రసాయనాల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వాలు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వీటితో పాటు.. తెలంగాణ రైతులకు రైతు భరోసా, రైతు బీమా? లాంటివి కూడా వర్తించనున్నాయి. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని తెలంగాణలో జిల్లాల వారీగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌లో రెండు నుంచి మూడు గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో కనీసం 125 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులకు సహాయం చేయడానికి, ఒక్కో క్లస్టర్ నుంచి ఇద్దరు రైతులను 'కృషి సఖీలు' లేదా 'క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్'గా ఎంపిక చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 5,000 వేతనం ఇవ్వనున్నారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనీలు ఉంటారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 9,250 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయి. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం జాతీయ బ్రాండ్ కల్పించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. జిల్లాల్లోని పరిశోధనా కేంద్రాలలో నమూనా క్షేత్రాలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. హన్మకొండ జిల్లాలో కూడా ఈ పథకం వేగవంతంగా అమలవుతోంది. జిల్లాలోని పలు గ్రామాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతులకు శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది.వ్యవసాయానికి అవసరమైన బయో ఎరువులు, జీవ రసాయనాలు అందుబాటులో ఉంచడానికి ప్రతి క్లస్టర్‌కు మూడు బయో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుంది. ఈ కేంద్రాలను రైతు సంఘాలు లేదా సహకార సంఘాలు నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 49 బయో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# 8 వేల కోట్లతో మంచినీటి సరఫరాకు ప్రణాళికలు



హైదరాబాద్,: హైదరాబాద్ సిటీలో తాగునీటి ఎద్దడి లేకుండా, అన్ని ప్రాంతాలకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు జలమండలి రూ. 8,000 కోట్ల భారీ వ్యయంతో ఒక భారీ ప్రణాళిక ను సిద్ధం చేసింది. హైదరాబాద్ నగరానికి నీటిని అందించే కృష్ణా, గోదావరి, సింగూరు, మంజీరా మరియు జంట జలశయాల (ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్) వనరులను ఒకే గొడుగు కిందకు తెస్తూ,నగరం చుట్టూ 140 కిలోమీటర్ల మేర 'రేడియల్ రింగ్ మె యిన్' పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ప్రధాన పైపులైన్లు వేసి, దానికి అనుసంధానంగా మరో 96 కిలోమీటర్ల మేర అంతర్గత నెట్‌వర్క్‌ను నిర్మించడం ద్వారా నగరం నలుమూలలకూ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయనున్నారుగతంలో కేవలం జంట జలశయాలపై ఆధారపడిన నగరం, ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల నుండి నీటిని పొందుతోంది. అయితే, ఏదైనా ఒక ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు జరిగినా లేదా సాంకేతిక సమస్యలు తలెత్తినా ఆయా ప్రాంతాల్లో సరఫరా పూర్తిగా నిలిచిపోతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు 'రింగ్ మెయిన్' వ్యవస్థ కీలకం కానుంది. దీనివల్ల ఒక మార్గంలో అంతరాయం కలిగినా, ఇతర వనరుల నుండి నీటిని మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయవచ్చు. రాబోయే రెండేళ్లలో గోదావరి 2, 3 దశలు కూడా అందుబాటులోకి రానుండటంతో, ఈ రింగ్ మెయిన్ ద్వారా 24 గంటల పాటు సమాన ఒత్తిడితో నీటిని అందించడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్ సిటీకి అంతరాయం లేని తాగునీటి సరఫరాను అందించేందుకు ప్రతిపాదించిన అత్యంత కీలకమైన పైపులైన్ నెట్‌వర్క్‌ను 'రింగ్ మెయిన్' అని పిలుస్తారు. ప్రధానంగా హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఈ ప్రధాన పైపులైన్‌ను ఒక వలయంలా ఏర్పాటు చేస్తారు. ఇది నగరంలోని పలు ప్రాంతాలను కలుపుతూ ఉండే ప్రత్యేక పైపులైన్లతో అనుసంధానమై ఉంటుందిసాధారణంగా ఏదైనా ఒక ప్రధాన పైపులైన్ దెబ్బతింటే ఆ ప్రాంతానికి నీటి సరఫరా నిలిచిపోతుంది. కానీ, ఈ రింగ్ మెయిన్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే, ఒక దిశలో మరమ్మతులు జరుగుతున్నప్పటికీ, వలయంలా ఉన్న ఇతర పైపులైన్ల ద్వారా నీటిని మళ్లించి నిరంతరాయంగా సరఫరా చేయడానికి వీలుంటుందని అధికారులు ప్లాన్ చేశారు. దీనివల్ల నగరవ్యాప్తంగా నీటి పంపిణీలో ఎలాంటి అవాంతరం లేకుండా నియంత్రించవచ్చు. హైదరాబాద్ నగరానికి ప్రస్తుతం రోజుకు సుమారు 600 మిలియన్ గ్యాలన్లు పైగా నీటి అవసరం ఉంది. కృష్ణా (మూడు దశలు), గోదావరి (మొదటి దశ) ద్వారా మెజారిటీ అవసరాలు తీరుతున్నాయి. రిజర్వాయర్ల నిర్మాణం: రింగ్ మెయిన్ ప్రాజెక్టులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి కీలక ప్రాంతాల్లో భారీ స్టోరేజ్ రిజర్వాయర్లను నిర్మిస్తున్నారు. ఇది భవిష్యత్తులో పెరిగే జనాభా అవసరాలకు అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది.

# కాలుష్య కోరల్లో సిటీ శివార్లు



### వ్యర్థ జలాలతో నిండిపోతున్న ఖాళీ స్థలాలు

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ శివార్లు మరింత విస్తరిస్తున్నా యి. అంతే వేగంగా శివారు ప్రాంతాల్లో పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు, పబ్‌లు వెలుస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ హాళ్ల నుంచి ఆహార వ్యర్థాలతో పాటు వ్యర్థ జలాలు కూడా భారీ మొత్తంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయకుండా ఇష్టారీతిన బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించకుండా పరిసర ప్రాం తాలను కలుషితం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెం ట్లు వదులుతున్న వ్యర్థాలతో పరిసరాలన్నీ మురుగుతో నిండిపోతున్నా యి. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రజల తో పాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్‌ల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా భూమి, గాలి కాలుష్యానికి పాల్పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పురపాలక శాఖల అధికారులు కనీస తనిఖీలు నిర్వహించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. కోట్లాది రూపాయలతో ఏర్పాటుచేసిన హోటళ్లలో కనీసం ఎస్టీపీలు,సెప్టిక్ ట్యాంకులు నిర్మించు కోవడం లేదు. సెప్టిక్ ట్యాకులు, ఎస్టీపీలు లేకున్నా సంబంధిత అధికా రులు నిర్వహణకు అనుమతులెలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ మహానగరం మరింతగా విస్తరించింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పరుగులు పెట్టడంతో రియల్ ఎస్టేట్ రంగం ఉరకలేసింది. దీంతో నగరం నలువైపులా గణనీయంగా విస్తరించింది. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో హైరెజ్ అపార్ట్‌మెంట్లు, వరల్డ్ క్లాస్ రెస్టారెంట్లు, రిసార్ట్స్ ఏర్పాటు ఊపందుకోవడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం శివార్లలోకి నాలా కనెక్షన్ అవసరం లేదని, ఎక్కడికక్కడ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. దీంతో శివారు ప్రాంతాల్లోని అన్ని బహుళ అంతస్తుల్లో ఎస్టీపీలను నిర్మించుకుంటున్నారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఎస్టీపీలు నిర్మించుకుని వ్యర్థాలను ప్రాసెస్ చేయాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. కానీ కొంతమంది అక్రమార్కులు హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్బుల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేసుకోకుండా పైపుల ద్వారా వ్యర్థాలను చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లోకి వదులుతున్నారు.

# సైబర్ దాడి వ్యూహం..

న్యూఢిల్లీ: ట్రిగర్ జారలేదు, గుండు బయల్దేరలేదు, మిసైల్ ప్రయోగం జరగలేదు. అయినా వెనెజువెలాలో పూర్తి యుద్ధం జరిగి ముగిసింది. అమెరికా విమానాలు ఎగరకుండా, రాడార్లు మౌనంగా మారాయి.అధ్యక్షుడు మదురో దంపతులు అదుపులోకి రాలేదు. ఇది సైబర్ యుద్ధం ? నాలుగు సంప్రదాయ యుద్ధాలకు (నేల, ఆకాశ, సముద్ర, స్పేస్) ఐదవ అధ్యాయం. ప్రపంచ యుద్ధ చరిత్రలో కొత్త అధ్యాయం రాసిన ఈ ఘటన ప్రతి దేశానికి పాఠాలు చెబుతోంది. వెనెజువెలా విద్యుత్ గుర్రం గురీ డ్యామ్ సూపర్ విజరీ సిస్టమ్ మొదట లక్ష్యం. రెండు కీలక టార్గెట్లతో మొత్తం విద్యుత్ సరఫరా కట్ అయింది. మిలటరీ అంధకారంలో మునిగింది. రాడార్లు ఆఫ్, ఎయిర్‌ఫోర్స్ ఇన్వర్టర్లపై ఆధారపడింది. ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ కూడా నిలిచిపోయింది. టెలిఫోన్లు పనిచేయలేదు, సమాచార బదిలీ ఆగిపోయింది. రాడార్లు రీబూట్ అయ్యే ముందే 150 అమెరికా విమానాలు దేశంలోకి చేరాయి.ఇది ఒక్కరోజు ఆపరేషన్ కాదు. 10?15 ఏళ్లుగా అమెరికా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ చిప్స్‌లో మాల్‌వేర్ ఏర్పాటు చేసింది. ఎప్పుడు కావాలంటే ఆ సిస్టమ్ షట్‌డౌన్ చేసే సామర్థ్యం కలిగింది. వెనెజువెలా చిప్స్ ఆధారంగా ఉండటం వల్ల వారి ప్రత్యేక రక్షణ లేకపోయింది. దొంగల మార్గాలు, సైనిక కదలికలు అన్నీ అమెరికాకు తెలిసాయి. యుద్ధ సమయంలో విద్యుత్ అంతరాయం తప్పనిసరి. సోలార్, జనరేటర్లు సిద్ధంగా ఉండాలి. విదేశీ చిప్స్, సాఫ్ట్‌వేర్‌లో బ్యాక్‌డోర్ ఉండే అవకాశం. స్వదేశీ సాంకేతికతపై ఆధారపడాలి. సైబర్ దాడులకు తట్టుకునే ఆల్టర్నేటివ్ నెట్‌వర్క్‌లు అవసరం

# దొడ్డుబియ్యం అమ్మకం సవాలే!



నల్గొండ: తెలంగాణ ప్రభుత్వానికి దొడ్డు బియ్యాన్ని వేలం వేయడం సవాల్‌గా మారింది. గోదాములు, రేషన్ షాపుల వద్ద నిల్వ ఉన్న దొడ్డు బియ్యం విక్రయానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్ పిలిచినా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. వేలం వేయడం ఆలస్యమైన కొద్దీ నష్టం కూడా పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో దొడ్డు బియ్యం విక్రయానికి మరోసారి టెండర్‌ను ఆహ్వానించి.. త్వరగా విక్రయించాలని సంబం ధిత శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకం రెండోసారి ఆహ్వానించే టెండర్‌లో.. కిలో బియ్యం ధరను కొంత తగ్గించాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. సర్కార్ నుంచి అనుమతి రాగా నే.. టెండర్ ఆహ్వానించాలనే యోచనలో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో ఉగాది నుంచి రాష్ట ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డులున్న వినియోగదా రులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటి వరకు రాష్ట్రంలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం మిగిలింది. ఈ బియ్యం విలువ సుమారుగా రూ.500 కోట్ల వరకు ఉంటుందని సివిల్ సప్లయ్ శాఖ అంచనా వేసింది. మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం టెండర్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలోనే పేరుకుపోయిన దొడ్డు బియ్యానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్‌ను ఆహ్వానించినా.. ఒక్క టెండర్ కూడా రాలేదు. దీంతో దొడ్డుబియ్యం కొనుగోలు కోసం టెండర్లు వస్తే గత మంగళవారమే తెరవాలి. కానీ ఒక్క టెండర్ కూడా రాకపోవడం తో.. మరోసారి టెండర్లను ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.అయితే దొడ్డు బియ్యం కొనుగోలుకు మొదటి సారి బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణ కారణం మొత్తం నిల్వగా ఉన్న 1.40 లక్షల టన్నులను ఒకే లాట్ కింద పెట్టడమే ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఈ టెండర్‌క్ పెద్ద బిడ్డర్లు రాకపోవడం, చిన్నబిడ్డర్లు పాల్గొనే అవకాశం లేక పోవడం ప్రధాన కారణమని చెబుతున్నారు. కనీసం చిన్న లాట్లుగా ఏర్పాటుచేసి టెండర్ ఆహ్వానిస్తే ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా వేలం వేయాలనుకున్న బియ్యం ధరను కిలో రూ.24గా సివిల్ సప్లయ్ శాఖ ముందే నిర్ణయించడం కూడా బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణకారణమని చర్చ ఉంది. వేలం వేయాలనుకుంటున్న దొడ్డురకం బియ్యం అప్పటికే పాతపడటం, సగానికిపైగా పురుగులు పట్టి నాణ్యత లోపించి ఉండటంతో ఆ ధర మరీ ఎక్కువ అని బిడ్డర్లు అభిప్రాయపడిన ట్టు తెలిసింది. ఇది సివిల్ సప్లయ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని వి ధానంతోనే సర్కార్‌కు ఆర్థికంగా తీవ్రనష్టం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండోసారి ఆహ్వానించే టెండర్లలో మార్పు లు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని తెలిసినా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి దొడ్డుబియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీ మేరకు ఏప్రిల్ నెలలోనే ఉగాది పండుగ రోజునే సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో.. గోదాముల్లో 1.4 లక్షల టన్నుల బియ్యం, రేషన్‌షాపు డీలర్ల వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకుపోయినాయి.రేషన్‌షాపుల్లోని బియ్యం పందికొక్కులు బుక్కి, ముక్కిపోయి పాడైపోతు న్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డీలర్లు అధికారులు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అధికారుల ఉదాసీనత వల్లే 10 నెలలుగా రూ.500 కోట్ల విలువైన బియ్యం అటు రేషన్‌దుకాణాలు, ఇటు గోదాముల్లో మూలుగుతున్నట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దొడ్డుబియ్యాన్ని వేలం వేయాలని అప్పటి సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేసినా టెండర్ పట్టాలెక్కడానికి 4నెలలు పట్టడం గమనార్హం. అధికారులు ముందుగా స్టాక్ నిలిపేసి నా, లేదంటే స్టాక్‌ను వెంటనే వేలంలో అమ్మినా సివిల్ సప్లయ్‌కు భారీనష్టం తప్పేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సిసిఆర్‌సి కార్డు ఉన్నా 'అన్నదాతా సుఖీభవ'కు దూరం

బూర్జ : కౌలు రైతులను అన్నదాతా-సుఖీభవ పథకానికి ప్రభుత్వం దూరం చేసింది. ప్రస్తుతం పంట సాగు హక్కుదా రుల పత్రం (సిసిఆర్‌సి కార్డు) ఉన్న వారు, గతంలో రైతు భరోసా అందుకున్న వారు సైతం ఇప్పుడు ప్రభుత్వ సాయానికి నోచుకోలేకపో తున్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసినా ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం వారిని పరిగణనలోకి తీసుకోలేదు. కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాలేదనే సాకుతో వారికి ఈ పథకాన్ని వర్తింపజేయడం లేదు. కౌలు కార్డులు దక్కినా, దాని ఫలితం మాత్రం కౌలు రైతులు పొందలేకపోతున్నారు. విత్తనాల పంపిణీ దాదాపు పూర్తయిన తర్వాత కార్డులు ఇవ్వడం వల్ల ప్రయోజ నం లేకుండా పోతోంది. బ్యాంకు రుణాలూ దక్కడం లేదు. భూ యజమానులు అప్పటికే ఆ భూమిపై రుణం తీసుకోవడంతో కౌలు రైతులకు బ్యాంకర్లు రుణం మంజూరు చేయడం లేదు. రాష్ట్ర వ్యాప్తం గా ఈ ఏడాది పది లక్షల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను జారీచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.జూన్ రెండో వారంలో కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టింది. ఇప్పటివరకు మొత్తం 4,58,987 మందికి జారీ అయ్యాయి. సర్వే నంబర్ల ఆధారంగా 2,86,383 మందికి, భూ సమగ్రసర్వే జరిగిన చోట ల్యాండ్ పార్శిల్ మ్యాప్ ఆధారంగా 1,72,604 మందికి అందించింది. కౌలు రైతులను గుర్తించి సిసిఆర్ సి కార్డుల జారీని సులభతరం చేస్తామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన పంట సాగు హక్కుదారుల చట్టం-2019నే యథాతథంగా అమలు చేసింది. దీంతో, భూ యజమానుల దయాదాక్షిణ్యంపైనే కార్డుల జారీ ప్రక్రియ సాగుతోంది. తమ భూమిపై భవిష్యత్తులో కోర్టులకు వెళ్తారన్న భయం, పిఎం కిసాన్, రైతు భరోసా, అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు తమకు రావనే ఉద్దేశంతో అంగీకార పత్రాలపై సంతకాలు చేసేందుకు చాలాచోట్ల భూ యజమానులు అంగీకరించలేదు.వ్యవసాయం గిట్టుబా టు కాకపోవడంతో ఒకట్రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల్లో కొందరు తమ భూములను కౌలుకి ఇచ్చి వలస వెళ్లిపోతున్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం కాపీలు ఇవ్వడానికి, రాతపూర్వక సమ్మతి తెలపడానికి వారు అక్కడి నుంచి ఇక్కడికి రావడానికి ఇష్టపడడం లేదు. అధిక శాతం జిల్లాల్లో సగం మందికి కూడా అందని వైనం: చాలా జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో సగం మందికి కూడా కార్డులు అందలేదు. తూర్పుగోదావరి జిల్లాలో 1.10 లక్షల మం దికి కార్డులు జారీ చేయాలనేది లక్ష్యం కాగా, ఇప్పటివరకూ 4,63,595 మందికి మాత్రమే అందింది.

# ఏపీలో భారీగా పుల్లరిన్ నిక్షేపాలు



కడప: రాయలసీమను రతనాలసీమ గా పేర్కొంటారు. ఖనిజ సంపదకు పెట్టింది పేరు కూడా. అందుకే ఖనిజాల కాణాచి అంటారు. చిత్తూరు, కర్నూలు,కడప, అనంతపురం జిల్లాల్లో ఖనిజ నిక్షేపాలు అధికం. రాయలసీమలో దొరికే ఖనిజ నిక్షేపాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని.. ఇది అత్యంత విలువ చేసే గని అని అమెరికా పరిశోధనల్లో తేలినట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలోని మంగంపేట బెరైటీస్ గనుల్లో అరుదైన పుల్లరిన్ ఖనిజా నిక్షేపాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు సమాచారం. నానో టెక్నాలజీకి కీలకమైన పుల్లరిన్ వెలికి తీస్తే దేశ భవిష్యత్తే మారిపో తుంది. ప్రస్తుతం దీనిపైనే పెద్ద చర్చ నడుస్తోంది.సుమారు 18సం వత్సరాల కిందట మంగంపేటగనుల్లో భారీగా పుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటినుంచి లోతైన అధ్యయనం కొనసాగుతోంది. పుల్లరిన్ అనేది కార్బన్ మిళితమైన ఓ పదార్థం. గోళ, స్థూపాకార ఆకృతుల్లో ఉండే ఖనిజం. అయితే ఇది ఉక్కు కంటే దృఢత్వంలో 2005 రెట్లు ఎక్కువ. పది రెట్లు తేలికైంది కూడా. అ ందుకే అమెరికాలోతైన పరిశోధనలు చేపట్టింది. మిగతా దేశాలు సైతం ఇప్పుడు అదే పనిలో ఉన్నాయి. మంగంపేట బెరైటీస్ గని పరిసరాల్లో మొత్తం 156 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నమూనాలు సేకరించిపరీక్షించారు. భువనేశ్వర్ లోని ఐఎంఎంటీబృందం సైతం ఇక్కడ నమూనాలను సేకరించింది. కానీ తరువాత ఎందుకో సైలెంట్ అయింది.పుల్లరిన్ అనేది ప్రత్యేక ఖనిజం. ఎన్నో రకాల ప్రయోజనాలు దీని సొంతం. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, పిడుగుపాటు నుంచి రక్షణకు విమానాలకు పైపూతగా దీనిని వాడుతారు.

# మరో ఎంపీకి కేంద్ర మంత్రి పదవి..

విజయవాడ: కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై ఊహాగానాలు వస్తున్నాయి. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరుపుతారని ప్రచారం నడుస్తోంది. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి నేతలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. మిత్రపక్షాలకు సైతం పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తారని కూడా పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీలో తెలుగుదేశం పార్టీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. ఇప్పటికే ఆ పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు ఏపీ నుంచి. ఏపీ నుంచి బిజెపికి ఒక మంత్రి పదవి ఉంది. అయితే జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉండగా.. ఒక మంత్రి పదవి కూడా కేటాయించలేదు. అయితే ఇప్పుడు జనసేనకు కాకుండా టిడిపికి మరో పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ సీనియర్ నాయకుడికి ఆ బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఏపీ నుంచి ఎన్డీఏ తరపున 21 మంది ఎంపీలు గెలిచారు. అందులో 16 మంది తెలుగుదేశం పార్టీ నుంచి.. బిజెపి నుంచి ముగ్గురు? జనసేన నుంచి ఇద్దరు గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు ఎంపీలకు మాత్రమే పరిమితం అయింది. టిడిపి నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కింది. కీలకమైన పౌర విమానయాన చూస్తున్నారు ఆయన. గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ సైతం కేంద్రమంత్రి అయ్యారు. తొలిసారిగా గుంటూరు నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అయినా సరే ప్రధాని మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. మరోవైపు నరసాపురం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ. ఆయనకు అనూహ్యంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. వాస్తవానికి బిజెపి తరఫున రాజమండ్రి నుంచి గెలిచిన పురందేశ్వరికి కానీ.. అనకాపల్లి నుంచి గెలిచిన సీఎం రమేష్ కు కానీ క్యాబినెట్ పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు బిజెపికి ఏపీ నుంచి మరో మంత్రి పదవి వస్తుందంటే కచ్చితంగా పురందేశ్వరి, సీఎం రమేష్ మధ్య గట్టి పోటీ ఉంటుంది.జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి బాలశౌరి, కాకినాడ నుంచి మరొకరు గెలిచారు.

# 5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్‌ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది. మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్‌లో 8.37 ఎకరాలు, కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది. బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి.

దీంతో కొండ ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్‌ఎండీఏ కసరత్తు చేస్తోంది. మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలనుకునే సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు..?

## 42 ఎకరాల భూమి

విజయవాడ, : హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన కొండాపూర్ ప్రాంతంలో గల 42 ఎకరాల భూమి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. సుమారు 4,000 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. కర్నూలు కేంద్రంగా పనిచేసే బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ కు చెందిన ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదానికి మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఉన్నాయి. కర్నూలు జిల్లా కేంద్రంగా బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ రిజిస్టర్ అయింది. ఈ ట్రస్ట్‌కు కొండాపూర్‌లోని సర్వే నంబర్లు 105 నుంచి 108 వరకు సుమారు 42.03 ఎకరాల భూమి ఉంది. 2005లో అప్పటి ప్రభుత్వం జీఓ 2065 ద్వారా ఈ యూఎల్‌సీ మిగులు భూములను ట్రస్ట్‌కు క్రమబద్ధీకరించింది. బాలసాయిబాబా మరణం తర్వాత ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను ఏపీ దేవాదాయ శాఖ చేపట్టింది. కర్నూలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని ఈ ట్రస్ట్‌కు అధికారిగా నియమించారు. ఈ వివాదంలో ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ ప్రవేశించడంతో సమస్య సంక్లిష్టంగా మారింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ, ట్రస్ట్ పేరుకు బదులుగా 'భూపతి ఎస్టేట్స్' పేరును చేర్చింది. బాలసాయి బాబా ట్రస్ట్ భూములను ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తమకు సమాచారం ఇవ్వకుండా, ఏపీ పరిధిలో ఉన్న ట్రస్ట్ భూములను తెలంగాణ ప్రభుత్వం ఎలా బదలాయిస్తుందని ఏపీ దేవాదాయ శాఖ ప్రశ్నిస్తోంది. ఈ క్రమబద్ధీకరణ చెల్లదని, తెలంగాణ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ కీలకమైన కౌంటర్ దాఖలు చేశారు. ఈ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చట్టం కింద ఏపీలో రిజిస్టర్ అయింది. కాబట్టి దాని ఆస్తుల నిర్వహణ ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోకే వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని భూములు ఆ రాష్ట్రాలకే చెందుతాయన్న నియమం ఉన్నప్పటికీ, ఒక రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని ట్రస్ట్ ఆస్తులను మరో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడుతుందని ఏపీ ప్రశ్నిస్తోంది. ఈ భూములపై తెలంగాణకు ఎలాంటి పరిపాలనాపరమైన అధికారం లేదని ఏపీ తేల్చి చెప్పింది. తెలంగాణ ప్రభుత్వం ఈ భూములు తమ భౌగోళిక పరిధిలో ఉన్నాయని, స్థానిక రెవెన్యూ నిబంధనల ప్రకారమే మార్పులు జరిగాయని భావిస్తోంది. అయితే, ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌పై తెలంగాణ ప్రభుత్వం తన తదుపరి వాదనలను కోర్టులో వినిపించాల్సి ఉంది. గతంలో కొందరు పిటిషన్లు వేసి ఉపసంహరించుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తుండటంతో, ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది. 4,000 కోట్ల విలువైన భూమి కావడం, ఇందులో ఒక ఆధ్యాత్మిక ట్రస్ట్, ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంతో ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. హైకోర్టు ఇచ్చే తీర్పు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల పంపకాల వివాదాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ..?




కడప, : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు. ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారంజరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతోదాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండుసంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు .ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

# సంపన్నుల సంపద భయం!

### తమ పై పన్నులేయాలంటూ బహిరంగ లేఖ
### కార్పొరేట్ల నుండి దావోస్‌లో సంతకాల సేకరణ
### వెబ్‌సైట్ పెట్టి ప్రచారం




'సంపద ఒక వైపు కేంద్రీకృతమయ్యే కొద్దీ మరోవైపు పేదరికం, అభద్రత, పేదరికం పెరుగుతాయి. ఈ ప్రక్రియ కార్మిక వర్గంలో అశాంతి, ఆగ్రహం, విప్లవ చైతన్యాన్ని పెంచుతుంది' కొన్ని వందల సంవత్సరాల క్రితం కారల్ మార్క్స్ చెప్పిన మాట ఇది! సరళీకరణ ఆర్థిక విధానల ఫలితంగా మన దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రస్తుతం పెరుగుతున్న అంతరాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. శతకోటీశ్వరుల సంపద అనూహ్యంగా పెరుగుతుండగా, సామాన్యుల రోజువారీ జీవనం కూడా కష్టమవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఈ పరిస్థితి సంపన్నుల్లో సైతం ఆందోళనకు దారి తీస్తోందా? కార్మికవర్గం జీవన భద్రతను కూడా కోల్పోతే తిరుగుబాటు అనివార్యమన్న మార్క్స్ చెప్పిన మాట వారిని భయపెడుతోందా? దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైన కొందరు శతకోటీశ్వర్లు తమపై తక్షణమే సంపద పన్ను విధించాలంటూ వివిధ దేశాల ప్రభుత్వాలను కోరుతూ విడుదల చేసిన బహిరంగ లేఖ ఇటువంటి అనుమానాలనే కలిగిస్తోంది. 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 400 మంది సంపన్నులు ఆ లేఖపై సంతకాలు చేశారు. అంతటితో ఆగకుండా 'టైమ్ టు విన్ ' పేరిట ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శతకోటీశ్వరు లను సంతకాలు చేయాలని కోరుతున్నారు. సంపద పన్నును విధించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోని విషయం తెలిసిందే. తాజాగా విడుదలైన లేఖపై సైతం మన దేశానికి చెందిన శత కోటీశ్వరులు ఎవ్వరూ సంతకాలు చేయకపోవడం గమనార్హం.

లేఖలో ఏముంది?: 'దావోస్‌కు హాజరైన మిత్రులారా×మనందరికీ ఇది గెలిచే సమయం' అన్న పేరుతో ఈ లేఖ విడులైంది. 'అత్యంత ధనికులు, మిగిలిన వారి మధ్య అంతరం రోజురోజుకి పెరుగుతోంది. పొరుగనే ఉన్న కాలనీల నుండి దేశాల వరకు ఈ చీలిక విస్తరించింది. ప్రపంచంలోని అత్యంత ధనికులపై ఒక్కశాతం మంది 95 శాతం మంది జనాభ వద్ద ఉన్న సంపద కన్నా ఎక్కువ పోగేసుకున్నారు. ఈ కొద్దిమంది ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను ఆధీనంలోకి తీసుకున్నారు. మీడియా గొంతు నొక్కారు. సాంకేతికత, ఆవిష్కరణలపై పట్టు సాధించారు. పేదరికం, సామాజిక వెలివేతను మరింతగా పెంచుతున్నారు. మా లాంటి కొద్ది మంది వద్ద పోగుపడుతున్న సంపద సమాజాన్ని ప్రమాదపు అంచున నిలిపిందన్న దానిలో సందేహమే లేదు. అధిక సంపద కొద్ది మందికి అతి నియంత్రణకు అవకాశం ఇచ్చింది. అది మన భద్రమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతొంది. ఇప్పుడు ఆ నియంత్రణకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చేసింది. అత్యంత ధనికులపైన అంటే మాపైన పన్ను వేయండి. ఇది ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి దోహద పడుతుంది.' అని లేఖలో వారు పేర్కొన్నారు.

# ఏపీలో కొత్త పార్టీలు

విజయవాడ, : ఏపీలో కొత్త పార్టీలు రానున్నాయా? ఆ స్పేస్ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. జాతీయ పార్టీల ప్రభావం అంతంత మాత్రమే. అధికార టిడిపి, జనసేనలు ప్రాంతీయ పార్టీలు. వాటితో అధికారం పంచుకున్న బిజెపి జాతీయ పార్టీ. మరో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉంది. అది సైతం ప్రాంతీయ పార్టీ. ఇంకా చిన్నచితకా పార్టీలు ఉండనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల ఏర్పాటు అంశం అనేది హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఏబీ వెంకటేశ్వరరావు, విజయసాయిరెడ్డి, షర్మిలాలు కొత్త పార్టీలు పెడతారని ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ముగ్గురు పార్టీలు పెడితే ఎవరికి నష్టం అంటే మాత్రం..

కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి. అయితే ఆ ముగ్గురు టార్గెట్ సైతం జగన్మోహన్ రెడ్డి పార్టీ అని తెలుస్తోంది. వారి పార్టీల ఏర్పాటు వెనుక కూడా ఒక రకమైన వ్యూహం ఉన్నట్లు సమాచారం. అయితే వారి పార్టీ ప్రకటన నేరుగా లేదు కానీ ప్రచారం మాత్రం జరుగుతోంది. ఏబీ వెంకటేశ్వరరావుజగన్మోహన్ రెడ్డి సర్కార్ బాధిత అధికారి. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి సర్కార్లు ఆయన ఇంటలిజెన్స్ అధికారిగా పనిచేశారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు చాలామంది టీడీపీలో చేరారు. ఆ సమయంలో నిఘా అధిపతిగా ఉన్న ఆయన టిడిపికి అనుకూలంగా పనిచేశారన్న అనుమానం జగన్ లో ఉండేది. అందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడిగా మారారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ రాష్ట్రానికి డిజిపి కావాల్సిన అధికారి లూప్ హోల్స్ లో ఉండిపోయారు. ప్రమోషన్ పొందిన నాడే పదవీ విరమణ చేశారు. అయితే ఇంతటి మూల్యాన్ని చెల్లించుకున్న తనకు తెలుగుదేశం అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఉంటుందని భావించారు. అయితే తన ఆలోచనకు తగ్గట్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు, పదవి దక్కలేదు. పైగా తాను ఆశించినట్టు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ట్రీట్మెంట్ ఇవ్వడం లేదన్న ఆవేదన ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సైతం తనకు ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించారు. మరోవైపు విజయసాయిరెడ్డికొత్త పార్టీ పెడతారన్న ప్రచారం నడుస్తోంది. ఏడాది కిందట ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వంతో పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు.. అయితే ఆయన రూటు మార్చినట్టు కనిపిస్తున్నారు. ఇటీవల నిత్యం జగన్ కోటరిని టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే వీలుగా ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని వెనుక తెలుగుదేశం హస్తం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి రెడ్డి సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి దక్కకుండా విజయసాయిరెడ్డి తో పార్టీని ఏర్పాటు చేయిస్తున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతోంది. వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీ ఏర్పాటు చేసిన షర్మిల అక్కడ నడపలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు అందుకున్నారు. సోదరుడు జగన్తో వచ్చిన విభేదాలతో ఆయనను అధికారం నుంచి దూరం చేయాలని చూసారు.

ఆ విషయంలో సక్సెస్ అయిన ఏపీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాలేదు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలను తప్పిస్తుందన్న ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో ఆమె ప్రత్యేక రాయలసీమ సాధన కోసం ఒక పార్టీని ఏర్పాటు చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటీవల రాజకీయంగా యాక్టివిటీస్ తగ్గించారు షర్మిల.

అందుకే ఈ ప్రచారం మరింతగా సాగుతోంది. అయితే వీరు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తారు అనేది ఒక్క ప్రచారం మాత్రమే. వారు పార్టీలు ఏర్పాటు చేస్తే మాత్రం అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే.

# వెడ్డింగ్ హబ్ గా తిరుపతి



తిరుపతి, : కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు భావించే వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల లో వివాహం చేసుకోవడం అత్యంత పవిత్రమని చాలామంది విశ్వసిస్తారు. ఆ పవిత్ర వాతావరణంలో కొత్త జీవితం ప్రారంభిస్తే దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం వివాహ జీవితానికి శుభకారకమని భావిస్తారు. ఏడుకొండల వాడి సన్నిధిలో జరిగే పెళ్లిని ఎంతో పవిత్రంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గౌరవిస్తారు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుమల?తిరుపతి ప్రాంతాన్ని వివాహాల కోసం ప్రత్యేక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామం నారావారిపల్లె కు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా అధికారులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పర్యాటక శాఖ కలిసి ప్రత్యేక ప్యాకేజీపై కసరత్తు చేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తిరుమలలో ఏటా సుమారు పదిహేను వేల నుంచి ఇరవై వేల వరకు వివాహాలు జరుగుతున్నాయి. శుభ ముహూర్తాలు ఉన్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తిరుపతి , తిరుచానూరు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లు వీటికి అదనమే. ఇప్పటికే టీటీడీ వివాహాలు చేసుకునే జంటలకు కొన్ని సౌకర్యాలు అందిస్తోంది.

'కళ్యాణ వేదిక' లో వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక దర్శన అవకాశం, ఆశీర్వచన కార్యక్రమం, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలు ఉన్నాయి. అయితే ఈ వేదికలో ఆర్భాటాలకు అవకాశం తక్కువగా ఉండటంతో, కొందరు భక్తులు కొండపై ఉన్న ప్రైవేటు మఠాలు, సత్రాలు లేదా దిగువ ప్రాంతాల్లోని కల్యాణ మండపాలను ఎంచుకుంటున్నారు. తొండవాడ , శ్రీనివాసమంగాపురం వంటి ప్రాంతాలు కూడా పెళ్లిళ్లకు ప్రాధాన్యం పొందుతున్నాయి. అయితే ఈ విధంగా ఇతర చోట్ల వివాహాలు చేసుకునే వారికి ఇప్పటివరకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అంశం ప్రభుత్వ దృష్టికి రావడంతో, ఇకపై కళ్యాణ వేదిక వెలుపల పెళ్లి చేసుకున్నా కూడా శ్రీవారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదాలు అందించే విధంగా కొత్త విధానం తీసుకురావాలని యోచిస్తోంది. వివాహ వేదిక అలంకరణ, భోజన ఏర్పాట్లు, రవాణా, వసతి వంటి సేవలను ప్రైవేటు సర్వీసు ప్రొవైడర్లకు అప్పగించి, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్యాకేజీగా అందించా లని ప్రతిపాదనలు రూపొం దిస్తున్నారు. దీని వల్ల పెళ్లి చేసుకునే వారికి సౌలభ్యం కలగడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలుపితే, తిరుమల?తిరుపతి ప్రాంతం ఆధ్యాత్మికతతో పాటు వివాహాల కోసం కూడా దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# Income Tax Department Sets FY26 Scrutiny Rules, Large Additions And Tax Evasion Cases To Be Examined

**Mumbai:** The Central Board of Direct Taxes (CBDT) has issued fresh guidelines for compulsory scrutiny of income tax returns filed during FY26. The new framework focuses on high-risk taxpayers while reducing scrutiny for routine compliance issues. According to the guidelines, notices for detailed scrutiny under Section 143(2) of the Income Tax Act, 1961 can be issued up to June 30 for eligible returns filed during the assessment year.




***Exemption Claims Under Scanner***

One of the major focus areas is trusts, institutions, NGOs and research organisations claiming tax exemptions despite losing their registrations or approvals. The scrutiny will cover cases where approvals under provisions such as Sections 12A, 12AB, 35 and 10(23C) were denied, cancelled or withdrawn by March 31, 2025, but the taxpayer still claimed exemption benefits in the return. However, taxpayers whose registrations were restored through appellate proceedings will not be covered under this category.

***Large Additions And Tax Evasion Cases Targeted***

The CBDT has also included cases involving large additions made in earlier assessments on recurring legal or factual issues. Returns may be selected for scrutiny where additions exceed Rs 50 lakh in metro cities including Mumbai, Delhi, Bengaluru, Chennai, Hyderabad, Kolkata, Pune and Ahmedabad. In other locations, the threshold has been fixed at Rs 20 lakh. Cases supported by verified information indicating possible tax evasion received from law-enforcement agencies, intelligence units or regulators will also face compulsory scrutiny.

***Relief For Routine Compliance Cases***

The tax department clarified that routine mismatches identified through AIS, SFT, NMS, CPC-TDS or automated analytics will not automatically trigger compulsory scrutiny unless supported by credible evidence of tax evasion. Tax experts said the move reflects a continued shift towards risk-based assessments and may reduce unnecessary disputes for compliant taxpayers.

***Revenue Collection Focus***

For FY27, the CBDT has been assigned a direct tax collection target of Rs 26.97 lakh crore. The department has also identified recovery opportunities worth Rs 2.57 lakh crore from tax demands that have already been confirmed by Commissioner of Income Tax (Appeals) authorities.

# Carlsberg India Prepares IPO Filing, Could Raise $700 Million



**Mumbai:** Carlsberg A/S is reportedly preparing to file draft papers for an initial public offering (IPO) of its India unit as early as this month. The potential listing could raise up to $700 million. Carlsberg is working with Kotak Mahindra Capital, and the local units of JPMorgan Chase and Citigroup on the proposed share sale, according to a report by Bloomberg. The IPO is expected to comprise a secondary share sale by the Danish brewer and may take place later this year. Deliberations are ongoing, and details including the size, structure, and timing of the transaction could change. Carlsberg representatives declined to comment beyond stating that the company is exploring options to increase shareholder value, including an IPO, with no final decision made. The banks did not respond to requests for comment. Global alcohol companies are increasingly looking to unlock value from their Indian operations, betting on rising consumption in one of the world's fastest-growing major economies. Pernod Ricard, maker of Absolut vodka and Chivas Regal, has also explored a potential listing of its India business and hired advisers. Carlsberg India is the country's second-largest brewer, with a market share of about 22%. Established in 2007, it operates 14 breweries across India, including eight company-owned and six contract manufacturing units. The company's closest listed peer, United Breweries Ltd., has a market value of roughly $3.6 billion. Its shares have fallen about 36% over the past year, compared with an 8% drop in India's Nifty 50 Index.

# IMF's Georgieva Warns World Must Brace For Frequent Economic Shocks




**Mumbai:** International Monetary Fund Managing Director Kristalina Georgieva said the world must build stronger foundations to withstand increasingly frequent shocks. "I am worried that we are not completely internalising yet that this is how the world is going to be," Georgieva told Bloomberg's podcast Leaders with Francine Lacqua. "We are not going to get to a place where shocks are gone." Georgieva, leading the Washington-based lender since 2019, has navigated crises including the Covid pandemic, the war in Ukraine, trade tensions, and the West Asia conflict. The IMF has a lending capacity of just under $1 trillion, and her role is to keep the fund's 191 members focused on supporting the global economy. "The best ammunition we have is objective analysis," she said. A major transformation underway is the spread of artificial intelligence and its implications for labour markets and local economies. Georgieva said the fund and other organisations previously failed to address inequalities arising from globalization and aim to avoid repeating similar oversights with AI.

